## పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# సముద్రములో రేగిన తుఫానును యేసు నిమ్మళపరచుట



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

BFC
PO Box 3
Winnipeg, MB R3C 2G1
Canada

©2015 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



యేసు మరియు ఆయన శిష్యులు ఒక పడవలో ప్రయాణించుచుండగా అకస్మాత్తుగా సముద్రములో తుఫాను రేగింది. అలలు బలముగా పడవను కొట్టినందున అది మునిగిపోసాగింది.

అలలు నీటితో నింపబడిన పడవను చూచి శిష్యులు భయపడి కేకలు వేశారు. యేసు పడవ క్రింది భాగంలో నిద్రించుచుండగా వారు భయంతో ప్రభువా, నశించిపోవుచున్నాము, మమ్ములను రక్షించుమని చెప్పి ఆయనను లేపారు.



"అల్ప విశ్వాసులారా, మీరెందుకు భయపడుతున్నారని" యేసు వారిని గద్దించాడు. అప్పుడు ఆయన ఆజ్ఞ యియ్యగా గాలియు సముద్రమును మిక్కిలి నిమ్మళముగా అయ్యాయి. ఆయన రేగుచున్న అలలను తుఫానును గద్దింపగా అవి లోబడ్డాయి.



గాలియు, సముద్రమును మిక్కిలి నిమ్మళముగా అయ్యాయి. అందుకు శిష్యులు ఆశ్చర్యపడి– ఈయన ఎట్టివాడో; ఈయనకు గాలియు సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొన్నారు.





కొన్నిదినముల తరువాత యేసు ప్రజలకు బోధించుచుండగా
అయిదువేలమంది ఆయనను వెంబడించారు. దేవుని శక్తి చేత
ఆయన ఒక చిన్నపిల్లవాని దగ్గర ఉన్న అయిదు రొట్టెలు,
రెండు చేపలతో అయిదు వేలమందికి ఆహారాన్ని
పెట్టాడు. సాయంత్రమైనప్పుడు
యేసు వారందరిని
పంపించి వేశాడు.

తనకంటె ముందుగా అద్దరిని దాటవలెనని శిష్యులను దోనె ఎక్కించి పంపివేశాడు.





ఆయన అందరిని
పంపివేసిన తరువాత
కొండమీదకు పోయి
ప్రార్థించుచూ ఒంటరిగా
గడిపాడు.



శిష్యులు ప్రయాణము చేయుచున్న
దోనెకు గాలి ఎదురైనందున
ఆ దోనె అలలచేత
కొట్టబడింది,
వారు ఎంత
ప్రయత్నించిననూ
అవతలి దరికి
చేరుకోలేకపోయారు.
ఏంచేయాలో
శిష్యులకు
అర్ధంకాలేదు.
వారు
భయపడ్డారు.



ఇంచుమించు ఉదయం
మూడు నుండి ఆరు గంటల
లోపల సమయంలో ఒక పెద్ద
రూపము సముద్రములో
నీటిమీద నడుచుకుంటూ
తమ యొద్దకు రావడం చూసి
అది భూతమనుకొని
భయంతో కేకలు వేశారు.
అప్పుడు యేసు నీటిపై
నడుచుకుంటూ వారి
యొద్దకు వచ్చాడు.

యేసు వారితో-"ధైర్యము
తెచ్చుకోనుడి; నేనే,
భయపడకుడని" చెప్పాడు.
అప్పుడు పేతురు యేసుతో-
ప్రభువా, నీవే అయితే నీళ్లమీద
నడిచి నీయొద్దకు వచ్చుటకు
నాకు సెలవిమ్మని అడిగాడు.
యేసు రమ్మనగానే పేతురు
దోనె దిగి నీళ్లమీద నడిచాడు.





కాని గాలిని
చూచి భయపడి
మునిగిపోసాగాడు.
అప్పుడు అతడు కేకలు
వేసి "ప్రభువా, నన్ను
రక్షించుమని"
వేడుకొన్నాడు.

వెంటనే యేసు చెయ్యి చాపి పేతురును పట్టుకొని–
అల్పవిశ్వాసీ, ఎందుకు సందేహించితివని అతనిని
అడిగాడు. వారు దోనె ఎక్కినప్పుడు గాలి అణిగింది.



అంతట దోనెలో ఉన్నవారందరు
వచ్చి-"నీవు నిజముగా దేవుని
కుమారుడవని" చెప్పి ఆయనకు
మ్రొక్కారు.



# సముద్రములో రేగిన తుఫానును యేసు నిమ్మళపరచుట

ఈ కథను మనము బైబిలులో

మత్తయి **8**, మత్తయి **14**, మార్కు **4**,
లూకా **8** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.